www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 155 | హైదరాబాద్ | ఆదివారం | 28-09-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు


## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

గజ్వేల్ మండలం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్బంగా పద్మశాలిలు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గోని పూలమాలలు వేసి నీవల్పరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాధన లో ముఖ్యలు స్వతంత్ర సమవరయోధుడు దర్శినిక నాయకులు వైతలీకుడు కొండా లక్ష్మణ్ సమాసజానికి విశేషా కృషి చేసిన వ్యక్తి అన్నారు. ప్రజలందరూ ఆమె అడుగు జాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ యఫ్ డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తాజా మునిసిపల్ చైర్మన్ రాజమౌళి మాజీ మునిసిపల్ చైర్మన్ గొౕరె భాస్కర్ ముదుపు భూమిరెడ్డి దేవులపల్లి రాజారాం దేవులపల్లి మనోహర్ నక్క రాములు బింగి స్వామి ప్రేమ కుమార్ మాజీ మున్సిపాల్ కౌన్సిల్ కనకయ్య వివిధ పార్టీ నాయకులు యతది తరులు పాల్గొన్నారు.



# సర్కారు తప్పిదంతోనే మెట్రో భారం!

- లోపభూయిష్టంగా మెట్రో విస్తరణ ప్రాజెక్టు డీపీఆర్
- వాటిపై స్పష్టత ఇవ్వకుండా రేవంత్ ప్రభుత్వం కాలయాపన
- 2100 కోట్ల అప్పు ఇస్తే ఆర్థిక ఊరటతో దారికి రానున్న కంపెనీ
- 20 ఏండ్ల తర్వాత మెట్రోతోపాటు భూములూ సర్కారుకు!
- ముందుచూపు లేకుండానే రూ.43 వేల కోట్ల ప్రతిపాదనలు
- గతంలోనే డీపీఆర్‌లో అనేక లోపాలను ఎత్తిచూపిన కేంద్రం
- కేంద్రానికి ఎల్అండ్‌టీ లేఖతో ప్రభుత్వ నిర్వాకం బట్టబయలు
- ఆ తర్వాతనే హడావిడిగా సంప్రదింపులు చేసి మెట్రో టేకోవర్

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

నగరంలో ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వరకు మెట్రో రైలు ఉంది. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు.. మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు ప్రభుత్వం మెట్రోను విస్తరించాలనుకుంటున్నది. మరి ఎల్బీనగర్‌మియాపూర్ మెట్రోను ఎల్అండ్‌టీ నిర్వహిస్తున్నపుడు రేపు విస్తరించే ప్రాజెక్టుల నిర్వహణ ఎవరు చూస్తారు? సామాన్యుడికి సైతం వచ్చే సందేహం ఇది. కానీ ఏడాదిపాటు మెట్రో విస్తరణ ప్రాజెక్టుపై కసరత్తు చేసిన హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు లిమిటెడ్

..మిగతా 2లో



# మూసీ ముంచేసింది..

- భారీ వర్షా లతో మూసీలో పెరిగిన నీటి ప్రవాహం
- నీట మునిగిన మహాత్మాగాంధీ బస్‌స్టేషన్
- పరీవాహక ప్రాంత కాలనీలన్నీ జలమయం
- బస్టాండ్‌లోనే చిక్కుకుపోయిన ప్రయాణికులు
- సురక్షిత ప్రాంతాలకు తరలించిన హైడ్రా, ఎస్‌డీఆర్ఎఫ్
- ముసరాంబాగ్ వంతెన మూసివేసిన అధికారులు

03



## హైదరాబాద్ సీపీగా సజ్జనార్

- తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు
- హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా సీవీ ఆనంద్
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ రామకృష్ణారావు

03

# స్థానిక ఎన్నికలు వాయిదా వేయండి

**బీసీ రిజర్వేషన్లపై విచారణ అక్టోబర్ 8 కి వాయిదా**

- మీరు ఎన్నికలు నిర్వహించినా మేం కేసు విచారిస్తాం
- గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగా జీవో ఎలా ఇచ్చారు
- సెక్షన్ 285ఏ సవరించి 3 నెలలు కాకుండానే జీవో ఎందుకు?
- కోర్టుల జోక్యం ఉండకూడదంటే ఎలా?
- పది రోజుల ఎన్నికలు వాయిదా వేసుకోండి
- ఆగస్టు 31న గవర్నర్‌కు పంపి.. నెల తిరగక ముందే జీవో ఇస్తారా?
- మూడు నెలల పరిమితిని సుప్రీం విధించింది కదా
- బీసీ రిజర్వేషన్లపై చట్ట ప్రకారం ముందుకెళ్లండి



**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9 పై ఇవాళ హైకోర్టులో వాడివేడి వాదనలు జరిగాయి. ప్రభుత్వం రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధమవుతోందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగా ప్రభుత్వం జీవో ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందని బెంచ్ ప్రశ్నించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం మూడు నెలల కాల పరిమితి ఉందని, ఆగస్టు 31న గవర్నర్ పరిశీలనకు బిల్లు పంపి నెల రోజులు కూడా కాకముందే ఎలా జీవో జారీ చేస్తారని అడ్వొకేట్ జనరల్ ను ప్రశ్నించింది. కేసు వాయిదా వేస్తే నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉందని పిటిషన్ తరపు న్యాయవాది తెలిపారు. దీనిపై ఏజీ సుదర్శన్ రెడ్డిని బెంచ్ ప్రశ్నించింది. ఈ అంశంపై రాష్ట్ర శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని, చట్ట సభను

..మిగతా 3లో

# ఆపరేషన్ సిందూర్ టైమ్‌లో అందాల పోటీలు నిర్వహించాం

- హైదరాబాద్ అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించాం
- శాంతిభద్రతల విషయంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నాం
- హైదరాబాద్ అంటే ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ
- ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో భాగ్యనగరం పోటీ పడుతున్నది
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- శిల్పారామంలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం




**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించి, ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని, శాంతి భద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్ మొదటి స్థానంలో ఉందని

..మిగతా 2లో




# రేవంత్ రెడ్డి పారిపోతాడేమో..

- బీఆర్ఎస్‌లో చేరిన కొడంగల్ కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై రగిలిపోతున్నారు
- కొడంగల్‌కు రేవంత్ రెడ్డి చక్రవర్తి ఏమీ కాదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తెలంగాణ బ్యూరో, సిద్దిపేట పవర్ :**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ చేయరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జోస్యం చెప్పారు. కొడంగల్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సొంత నియోజకవర్గ ప్రజలు

..మిగతా 2లో



# బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్

- ఒడిశాలో లాంఛనంగా సేవలను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ
- టీసీఎస్, సీ-డాట్, తేజస్ నెట్‌వర్క్స్‌తో కలిసి పూర్తి దేశీయంగా రూపకల్పన
- 26,700 మారుమూల గ్రామాలకు అందనున్న హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు
- సొంత టెలికాం టెక్నాలజీ కలిగిన ఐదో దేశంగా నిలిచిన భారత్
- త్వరలోనే ఈ నెట్‌వర్క్‌ను 5జీకి అప్‌గ్రేడ్ చేయనున్నట్లు వెల్లడి



02



## మీది కమీషన్ల దందానే..

- రూ.15వేల కోట్ల స్కాంకు తెరలేపారు
- మేం అధికారంలోకి వచ్చాక ఎవ్వరినీ వదిలిపెట్టం
- సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు వార్నింగ్

02

## రాజకీయాలకు సీపీఐ నారాయణ వీడ్కోలు

- జాతీయ కార్యదర్శి నుంచి తప్పుకున్న నేత
- పంజాబ్- చండీగఢ్ సీపీఐ మహాసభలో నిర్ణయాలు
- 75 ఏండ్లు నిండిన వారిని తప్పించిన పార్టీ

**తెలంగాణ బ్యూరో, సిద్ధిపేట పవర్ :**



సీపీఐ నారాయణ పార్టీలోని కీలక పదవుల నుంచి తప్పుకున్నారు. గత కొన్ని ఏళ్లుగా సీపీఐ జాతీయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్న నారాయణ తన పదవి నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. పంజాబ్ చండీగఢ్ లో జరిగిన 25వ సీపీఐ మహాసభల్లో కీలక నిర్ణయాలు జరిగాయి. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజాను మినహాయించి, 75 ఏళ్లు నిండిన వాళ్లందరినీ తప్పించాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్త వాళ్లకు అవకాశాలు ఇవ్వడం, యువతకు ప్రాధాన్యత ఇవ్వాలనే అంశాలపై గతంలో విజయవాడలో జరిగిన పార్టీ మహా సభల్లోనే ప్రధానంగా చర్చ జరిగింది. అమలులో కొంత ఆలస్యమైనా మొత్తానికి పంజాబ్ లో జరిగిన మహా సభల్లో కచ్చితంగా అమలు చేయాలని కామ్రేడ్లు అనుకున్నారు. దానికి అనుగుణంగానే 75 ఏళ్లు నిండిన వాళ్లందరినీ కీలక పదవుల నుంచి తప్పించారు. సీపీఐ పార్టీలో కంట్రోల్ కమిషన్ ఏంటి? సాధారణంగా జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్రాల కార్యవర్గ సభ్యులు ముఖ్య నాయకులు అందరూ పార్టీకి సంబంధించినటువంటి భవిష్యత్తు కార్యాచరణపై, రాజకీయ అంశాలపై నిర్ణయాలు తీసుకుంటారు. అయితే, బయటి రాజకీయాలు కాకుండా పార్టీలో అంతర్గతంగా తలెత్తే సమస్యలను, వాటిని పరిష్కరించే పని కంట్రోల్ కమిషన్ చూస్తుంది. కంట్రోల్ కమిషన్ కు చైర్మన్, సెక్రెటరీ ఉంటారు. మొత్తం 9 మంది సభ్యులు ఈ కమిషన్ లో ఉంటారు. కామ్రేడ్ నారాయణ ప్రజా పోరాటాలతోనే కాదు, తన మాటల తూటాలతోను ప్రజల్లో, పత్రికల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. సీపీఐ నారాయణ, చికెన్ నారాయణ, అంతేకాదు ఇతర పార్టీలు నారాయణకు ఎన్నో బిరుదులు ఇచ్చాయి. ఎన్నో విమర్శలు కూడా చేశారు. కొన్నిసార్లు అయితే నోరు పారేసుకునే నారాయణ అని కూడా అతడ్ని కామెంట్ చేశారు. అయితే, సీపీఐ నారాయణ మాత్రం ఎప్పుడు తన శైలి మార్చుకోలేదు. ప్రజా సమస్యలపై, ప్రభుత్వాలపై తన మాటల తూటాలతో పేలుస్తూనే ఉండేవాడు. జాతీయ స్థాయిలో గత కొంతకాలంగా పని చేస్తున్న నారాయణ దేశవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్న ఎక్కడ ఉన్నా సరే, ప్రతిరోజు కీలక అంశాలపై స్పందిస్తూనే ఉంటారు. అంతెందుకు ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు, గవర్నర్లు, రాష్ట్రపతులు ఇలా ఎవరిని సీపీఐ నారాయణ వదల్లేదు.

## మీది కమీషన్ల దందానే..

- రూ.15వేల కోట్ల స్కాంకు తెరలేపారు
- మేం అధికారంలోకి వచ్చాక ఎవ్వరినీ వదిలిపెట్టం
- సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు వార్నింగ్



**తెలంగాణ బ్యూరో, సిద్ధిపేట పవర్ :**

ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని టూరిజం అభివృద్ధి పేరిట కమీషన్లు దండుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో కుట్రకు తెరతీసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఏకంగా 15వేల కోట్ల పనులు అప్పనంగా అప్పగిస్తూ మరో స్కాంకు రేవంత్ సర్కార్ తెరలేపిందని అన్నారు. లక్షల కోట్లు విలువ చేసే, వేలాది ఎకరాల భూములను తన అనుయాయులకు దారాదత్తం చేసేందుకు రేవంతు మార్కు భారీ స్కెచ్ వేశారని మండిపడ్డారు. ఓపెన్ బిడ్లు పిలవలేదు, అధికంగా బిడ్ దాఖలు చేసిన వారికి పనులు అప్పగించాల్సి ఉన్నా ఎక్కడా నిబంధనలు పాటించలేదని హరీశ్‌రావు అన్నారు. టెండర్లు పిలిచింది లేదు, నిబంధనలు పాటించింది లేదు.. కమీషన్లు దండుకునేందుకు వట్టి డంబాచారం, డబ్బా ప్రచారమని విమర్శించారు. ఇద్దరు, ముగ్గురిని మాత్రమే కన్సల్టెంట్స్ గా పెట్టుకొని పనులను సీక్రెట్‌గా ఎందుకు కట్టబెట్టాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఇందులో ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి? ప్రభుత్వ భూములను, ప్రజా ధనాన్ని ఎవరికి దోచి పెడుతున్నారని నిలదీశారు. లగ్జరీ వెల్ నెస్ రిసార్ట్స్, వైన్ యార్డు రిసార్ట్స్, లగ్జరీ హోటల్స్, వాటర్ ఫ్రంట్ రిసార్ట్స్, అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లు, థీమ్ పార్కుల అభివృద్ధి పేరిట మీరు చేస్తున్నది ముమ్మాటికీ స్కామే.. కమీషన్ల దందానే అని అన్నారు. ఈ స్కాం సంబంధించిన పూర్తి వివరాలను ఆధారాలతో సహా త్వరలో బయటపెడుతామని తెలిపారు. అధికారం శాశ్వతం కాదు, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ఈ దోపిడీలో భాగమైన ఏ ఒక్కరిని వదిలిపెట్టేది లేదని అన్నారు. ఈ మొత్తం స్కాంపై విచారణ జరిపిస్తం, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.. పబ్లిక్ మనీని రికవరీ పెడుతామని హెచ్చరించారు.




## రేవంత్ రెడ్డి పారిపోతాడేమో..

**మొదటిపేజీ తరువాయి**

రేవంత్ రెడ్డిపై ఆగ్రహంతో ఉన్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ గెలవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు బంధు పథకాన్ని రేవంత్ రెడ్డి బంద్ చేస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి గురించి అందరి కంటే ఎక్కువగా కొడంగల్ ప్రజలకే తెలుసని కేటీఆర్ అన్నారు. కొడంగల్‌కు రేవంత్ రెడ్డి చక్రవర్తి ఏమీ కాదని, ఆయనపై ప్రజలకు ఆగ్రహం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే కొడంగల్ నియోజకవర్గానికి తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారని విమర్శించారు. ఆయనకు కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్ రెడ్డి, తిరుపతి రెడ్డిలు రిబ్బన్ కట్ చేస్తున్నారని, అందుకే జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.

# సర్కారు తప్పిదంతోనే మెట్రో భారం!

**మొదటిపేజీ తరువాయి**

(హెచ్ఎంఆర్ఎల్), ప్రభుత్వానికి మాత్రం ఈ సందేహం రాలేదా? వచ్చినా ఉద్దేశపూర్వకంగా డీపీఆర్‌లో ఈ అంశాన్ని పొందుపరచలేదా? వాస్తవమేదైనా.. సర్కారు తప్పిదం తెలంగాణ ప్రజలపై రూ.15వేల కోట్ల మెట్రో భారం మోపింది. 'ప్రభుత్వంలో ఉన్నవాళ్లం! ఎల్అండ్‌టీని మనం అడిగేదేముంది!' అన్న తరహాలో కాంగ్రెస్ సర్కారు దుందుడుకు చర్య 20 ఏండ్ల పాటు అనవసరపు మెట్రో నిర్వహణ బాధ్యత ప్రభుత్వ భుజాలపై వేసింది.



**ఎల్అండ్‌టీని పరిగణించని ప్రభుత్వం**

హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ (ఏ) కింద వివిధ మార్గాల్లో 76.4 కిలోమీటర్ల విస్తరణ ప్రాజెక్టుల్ని రూ.24,269 కోట్లతో చేపట్టేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం డీపీఆర్ తయారు చేసింది. దీంతోపాటు రెండో దశ (బీ) కింద పలు మార్గాల్లో మరో 86.1 కిలోమీటర్ల విస్తరణ ప్రాజెక్టును రూ.19,579 కోట్లతో చేపడతామని డీపీఆర్‌లో పొందుపరిచింది. అంటే ఇప్పుడున్న 69 కిలోమీటర్ల మొదటి దశకు అదనంగా మరో 162.5 కిలోమీటర్ల విస్తరణను రూ.43,848 కోట్లతో చేపట్టాలని అనుకుంది. అలాంటప్పుడు డీపీఆర్ తయారు చేసే సమయంలోనే మొదటి దశ మెట్రో నడుపుతున్న ఎల్అండ్‌టీని పరిగణలోనికి తీసుకొని, వారితో మాట్లాడాలి. ఏ ప్రభుత్వమైనా భవిష్యత్తులో సాంకేతికంగా ఇబ్బందులు రాకుండా ఉండేందుకు చేపట్టే ముందుచూపు చర్య ఇది. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు ఎల్అండ్‌టీని తమ దరిదాపుల్లోకి కూడా రానీయలేదని స్పష్టమవుతున్నది. ఎందుకంటే.. గతంలో హైదరాబాద్ మెట్రో ఎండీ, ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారుగా ఉన్న ఎన్వీఎస్ రెడ్డి ఒక సందర్భంలో మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. మొదటి దశతో విస్తరణ ప్రాజెక్టుల అనుసంధానంలో ఎల్అండ్‌టీతో ఎలాంటి సమస్య లేదు అని స్పష్టం చేశారు. కానీ ఎల్అండ్‌టీ కేంద్రానికి లేఖ రాస్తూ మెట్రో విస్తరణ ప్రాజెక్టులో మేం భాగస్వాములం కాలేం, పైగా మొదటి దశను కూడా ప్రభుత్వాలే తీసుకోండి అని బాంబు పేల్చే వరకు అసలు విషయం బయటికి రాలేదు. మరి.. మెట్రో ఎండీగా 15 ఏండ్ల పాటు ఎల్అండ్‌టీతో టచ్‌లో ఉన్న ఎన్వీఎస్ రెడ్డి సమస్య లేదని చెప్పిన చాలాకాలం తర్వాత ఆ కంపెనీ మాత్రం సమస్య ఉందని కేంద్రానికి లేఖ రాయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అంటే ఆదిలో ఎల్అండ్‌టీ సుముఖంగానే ఉన్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పిలిచి మాట్లాడకపోవడం, ఏకపక్షంగా మెట్రో విస్తరణ ప్రాజెక్టులపై ముందుకుపోతుండటంతో ఆ కంపెనీ గుడ్‌బై చెప్పాలనే సంచలనం నిర్ణయం తీసుకుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**2100 కోట్లతో ఒడిసేదానికి 15వేల కోట్ల భారం!**

వాస్తవానికి కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే అప్పుల భారం ఉందన్న ఎల్అండ్‌టీకి ఆర్థికంగా ఊరట కల్పించేందుకు రూ.3వేల కోట్ల వడ్డీలేని రుణం ఇవ్వాలని ఒప్పందం జరిగింది. అందులో భాగంగా కేసీఆర్ ప్రభుత్వం రూ.900 కోట్లు ఇచ్చింది. అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మిగిలిన రూ.2100 కోట్లు సర్దుబాటు చేస్తే సరిపోయేది. ప్రభుత్వం అప్పు ఇచ్చినందుకు ఎల్అండ్‌టీ మెట్రో విస్తరణ ప్రాజెక్టుల్లోనూ పాల్గొనేది. పైగా ప్రభుత్వానికి ఎల్అండ్‌టీ తిరిగి రూ.3వేల కోట్లు చెల్లించేది. వీటన్నింటికీ మించి.. 2010 సంవత్సరంలో వైఎస్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా 35 ఏండ్ల పాటు ఎల్అండ్‌టీ నిర్వహణ బాధ్యతను చూడాల్సి ఉంది. ఆ మేరకు 2045 వరకు మెట్రో మొదటిదశ నిర్వహణ బాధ్యతను ఆ కంపెనీనే చూసుకునేది. ఆ తర్వాత ఒప్పందం ప్రకారం మెట్రో ప్రాజెక్టుతోపాటు ఆ కంపెనీకి అప్పగించిన 260 ఎకరాలకుపైగా అత్యంత విలువైన భూములు తిరిగి ప్రభుత్వానికే దక్కేవి. కానీ ఇప్పుడు రూ.2వేల కోట్లను ప్రభుత్వం ఎల్అండ్‌టీకి ఇచ్చేందుకు అంగీకరించింది. గతంలోని రూ.900 కోట్లు కలుపుకుంటే రూ.2900 కోట్ల నగదును ప్రభుత్వం ఆ కంపెనీకి చెల్లించినట్లయింది. ఇందుకు ప్రతిగా రూ.13వేల కోట్ల కంపెనీ అప్పులను ప్రభుత్వం భుజానికి ఎత్తుకుంది. ఇది ప్రభుత్వం తీరుతో రాష్ట్రంపై పడుతున్న మోయలేని భారం.

## రతన్ టాటా గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్ శంకుస్థాపన

- 41.50 కిలోమీటర్ల పొడవు, రెండు దశల్లో పూర్తి
- పర్యావరణ హిత సదుపాయాలతో ఆధునిక రహదారి రూపకల్పన
- పరిశ్రమలు, ఐటీ హబ్‌లు, ఫ్యూచర్ సిటీకి కీలక కనెక్టివిటీ

**తెలంగాణ బ్యూరో, సిద్ధిపేట పవర్ :**



హైదరాబాద్‌లో కనెక్టివిటీని బలోపేతం చేయడం, పరిశ్రమలు, ఐటీ హబ్‌లు , ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి దోహదం చేయడం లక్ష్యంగా రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ నిర్మాణానికి శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ రహదారి రావిర్యాల్ ఓఆర్ఆర్ నుంచి అమనగల్ ఆర్ఆర్ఆర్ వరకు విస్తరించి మొత్తం పొడవు 41.50 కిలోమీటర్లు ఉంటుందని అధికారులు తెలిపారు. రహదారి నిర్మాణం రెండు దశల్లో జరుగుతుంది. ఫేజ్-1 లో రావిర్యాల్ నుంచి మీర్కాన్‌పేట్ వరకు 19.20 కిలోమీటర్లు, ఫేజ్-2 లో మీర్కాన్‌పేట్ నుంచి అమంగల్ వరకు 22.30 కిలోమీటర్లు నిర్మాణం చేయనున్నారు. రహదారి వెడల్పు 100 మీటర్లు, 4+4 లేన్లతో రూపకల్పన చేయబడింది. దీనిలో మెట్రో రైల్వే కారిడార్, సైకిల్ ట్రాక్‌లు, ఫుట్‌పాత్‌లు, సర్వీస్ రోడ్లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. మొత్తం 14 గ్రామాల మీదుగా రహదారి విస్తరించనుంది. ఫేజ్-1 నిర్మాణానికి ₹1,911 కోట్లు, ఫేజ్-2 కు ₹2,710 కోట్లు ఖర్చు అవుతుంది. మొత్తం ప్రాజెక్టు వ్యయం ₹4,621 కోట్లు ఉండనుంది. ప్రాజెక్టు 8.94 కిలోమీటర్ల మేర రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో కూడా మార్గం కట్టబోతున్నది. ఈ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ పూర్తి అయిన తర్వాత పరిశ్రమలు, ఐటీ హబ్‌లు, ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ పెరుగుతుంది. పర్యావరణ హిత రవాణా కోసం సైకిల్ ట్రాక్‌లు, గ్రీన్ బెల్ట్స్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాలను ఏర్పాటు చేయనున్నారు. అదనంగా, ఈ రహదారి ఈసిటీకి కీలక కనెక్టివిటీని అందిస్తుంది, ముఖ్యంగా సెమీ కండక్టర్ , హార్డ్‌వేర్ ఉత్పత్తి రంగాలకు పెద్ద ఊతమివ్వనుందని అధికారులు పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ టైమ్‌లో అందాల పోటీలు నిర్వహించాం

**మొదటిపేజీ తరువాయి**

కేంద్రం ప్రకటించిందని ఆయన తెలిపారు. శిల్పారామంలో ఏర్పాటు చేసిన 'ప్రపంచ పర్యాటక దినోత్సవం' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కొత్త టూరిజం పాలసీని తీసుకువచ్చినట్లు తెలిపారు. గోల్కొండ, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఎకో, మెడికల్, హెల్త్ టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. హైదరాబాద్ అంటే ఓల్డ్ సిటీ కాదని, ఒరిజినల్ సిటీ అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోందని ఆయన అన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. పెట్టుబడులు పెట్టే వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్

- ఒడిశాలో లాంఛనంగా సేవలను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ
- టీసీఎస్, సీ-డాట్, తేజస్ నెట్‌వర్క్స్‌తో కలిసి పూర్తి దేశీయంగా రూపకల్పన
- 26,700 మారుమూల గ్రామాలకు అందనున్న హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు
- సొంత టెలికాం టెక్నాలజీ కలిగిన ఐదో దేశంగా నిలిచిన భారత్
- త్వరలోనే ఈ నెట్‌వర్క్‌ను 5జీకి అప్‌గ్రేడ్ చేయనున్నట్లు వెల్లడి

**ఒడిశా, సిద్ధిపేట పవర్ :**



ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది. శనివారం ఒడిశాలోని ఝార్సుగూడలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సుమారు రూ.37,000 కోట్ల వ్యయంతో, సౌర శక్తితో పనిచేసే 97,500 మొబైల్ 4జీ టవర్లను ప్రధాని మోదీ ప్రారంభించారు. దేశంలోని ప్రతి గ్రామానికి 4జీ సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన '100 శాతం 4జీ సాచురేషన్ ప్రాజెక్టు'కు కూడా ఆయన శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒడిశాలోని 2,472 గ్రామాలతో సహా దేశవ్యాప్తంగా సరిహద్దు, మారుమూల, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని 26,700కు పైగా గ్రామాలకు తొలిసారిగా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో సుమారు 2.2 కోట్ల మంది పౌరులకు ప్రయోజనం చేకూరనుంది.

**భారత టెక్ దిగ్గజాల భాగస్వామ్యం**

ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ రూపకల్పనలో బీఎస్ఎన్ఎల్‌తో పాటు దేశీయ టెక్ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీడాట్), తేజస్ నెట్‌వర్క్స్ లిమిటెడ్ కీలక పాత్ర పోషించాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా టీసీఎస్ డేటా సెంటర్ల ఏర్పాటు, నెట్‌వర్క్ నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వర్తించగా, సీడాట్ కోర్ అప్లికేషన్‌ను, తేజస్ నెట్‌వర్క్స్ బేస్ స్టేషన్లు, రేడియో పరికరాలను అందించాయి. లక్షకు పైగా సైట్లలో ఈ స్వదేశీ పరికరాలను విజయవంతంగా నెలకొల్పారు. ఈ నెట్‌వర్క్ పూర్తిగా క్లౌడ్ ఆధారితమైనది కావడంతో, భవిష్యత్తులో సులభంగా 5జీకి అప్‌గ్రేడ్ చేసేందుకు వీలుంటుందని అధికారులు తెలిపారు. ఈ విజయంతో, సొంతంగా 4జీ, ఆపై టెక్నాలజీలను అభివృద్ధి చేసిన డెన్మార్క్, స్వీడన్, దక్షిణ కొరియా, చైనా వంటి అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. టెలికాం పరికరాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి, జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక ముందడుగు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**గ్రామీణ భారత్‌కు డిజిటల్ వరం**

ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ జె. రవి మాట్లాడుతూ, "ఇది జాతి గర్వించదగ్గ చారిత్రాత్మక విజయం. టీసీఎస్, తేజస్ నెట్‌వర్క్స్, సీ-డాట్ భాగస్వామ్యంతో నిర్మించిన మా స్వదేశీ 4జీ నెట్‌వర్క్, ఆత్మనిర్భర్ భారత్ నినాదానికి నిలువుటద్దం" అని అన్నారు. టీసీఎస్ సలహాదారు, తేజస్ నెట్‌వర్క్స్ చైర్మన్ ఎన్. గణపతి సుబ్రమణియం మాట్లాడుతూ, "సొంతంగా టెలికాం టెక్నాలజీని అభివృద్ధి చేసిన అతికొద్ది దేశాల సరసన భారత్‌ను నిలబెట్టడం మాకు గర్వకారణం. బీఎస్ఎన్ఎల్‌లో ఈ నెట్‌వర్క్‌ను విజయవంతంగా వ్యవస్థీకృతం చేయడం దేశంలోని ప్రతి మూలకు శక్తివంతమైన డేటా, వాయిస్ నెట్‌వర్క్‌ను తీసుకెళ్లడంలో చరిత్రాత్మకమైనది" అని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్య, స్మార్ట్ వ్యవసాయ పద్ధతులు, 24 గంటల టెలిమెడిసిన్ వంటి సేవలు అందుబాటులోకి రావడానికి ఈ నెట్‌వర్క్ దోహదపడుతుంది. ప్రధాని మోదీ కలలు కన్న 'డిజిటల్ ఇండియా' లక్ష్య సాధనలో ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.



## సీఎం ఆర్ యఫ్ సహాయనిధి

# నీరు పేదలకు వరం

- **బీ ఆర్ యస్ సీనియర్ నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి**

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :** సీఎం ఆర్ యఫ్ సహాయానిధి నిరుపేదలకు వరమని బీ ఆర్ యస్ సీనియర్ నాయకులు చూలుకూరి మధుసూదన్ రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన ఇటిక్యాల రాజశేఖర్ రెడ్డి వాళ్ళ అబ్బాయి అనారోగ్యం గుర్రైనాడు హాస్పిటల్ అధిక ఖర్చులు నిమిత్తము చిలుకూరి మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి మాజీ యఫ్ డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి కొండపోచమ్మ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి రూ. 60,000/ మంజూరైంది. లబ్ధిదారులనికి బీ ఆర్ యస్ సీనియర్ నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి ఇటిక్యాల మాజీ సర్పంచ్ రవికాంటి చంద్రశేఖర్ చేతుల మీదుగా చెక్కు అందజేశారు. వీరి వెంట మొహమ్మద్ హైమద్ తదితరులు ఉన్నారు.

## చిట్యాల చాకలి ఐల్లమ్మ అడుగుజాడల్లో యువత నడవాలి

- **వీరనారి ధీరవనిత చాకలి ఐలమ్మను ప్రతి ఒక్కరు స్ఫూర్తిదాయకం కావాలి**

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :** దొరల భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన రజక ఐలమ్మ త్యాగం మరువలేనిది అని కాంగ్రెస్ జిల్లా నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామం గాంధీ చౌరస్తా వద్ద రజక ఐలమ్మ 130 వ జయంతి వేడుకలలో భాగంగా రజక సంఘం ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ కలసి ఐల్లమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన ధీర వనిత, మహిళా లోకానికి స్ఫూర్తి నిచ్చిన ఐలమ్మ అని అన్నారు. ఈ భూమి నాది, ఈ పంట నాది, దొరఎవ్వడు అంటూ దొర గుండెల్లో వణుకు పుట్టించిన నిప్పు కణిక, తన చేతికొచ్చిన పంటను ఇంటికి చేర్చి విజయం సాధించినదని వారి పోరాటం స్ఫూర్తిదాయకమని ఐలమ్మను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూపల్లి మధు, కొలిప్యాక మల్లేశం హనుమండ్ల మనోహర్ జూపల్లి బంగారి ఇటిక్యాల సుధాకర్ రెడ్డి, బోయిని పుల్లయ్య, బొల్లు పెద్దలు, కృష్ణ, భాస్కర్, మహేందర్ రమేష్, శ్రీను గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ మెడికల్ కాలేజీలో బతుకమ్మ సంబరాలు

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 27 ( సిద్ధిపేట పవర్ )** గాంధీ మెడికల్ కాలేజీలో శనివారం ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సిబ్బంది రంగురంగుల పూలను పేర్చి బతుకమ్మలకు పూజలు చేసి ఆటపాటలతో నృత్యాలతో అలరించారు. అనంతరం కళాశాలలో దుర్గామాత పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. కే. ఇందిర, వైస్ ప్రిన్సిపాల్ లు రాజారాం , డా.రవిశేఖర రావు, ప్రొఫెసర్లు కోటేశ్వరమ్మ, రమాదేవి డాక్టర్ చంద్రశేఖర రావు ఈ ఎన్ టీ ప్రొఫెసర్ రాథోడ్, ఏవో ప్రవీణ్ కుమార్ ఎం పి హెచ్ ఓ వేణుగోపాల్ గౌడ్, ఆఫీస్ సూపరింటెండెంట్ లు సురేష్ కుమార్ శివ ప్రభు సింగ్, లక్ష్మణరావు ల్యాబ్ టెక్నీషియన్లు, శివలీల తో పాటు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు ఔట్సోర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాక జెడ్పీటిసి గా నేను పోటీకి సిద్ధం

- **ఆశము గారి అమర గౌడ్**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 27 ప్రతినిధి**

దుబ్బాక జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ నుంచి దుబ్బాక మండలం పరిధిలోని పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన ఆశంగారి అమర గౌడ్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు నేను పోటీ చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రతి వారికి కృషి చేస్తానని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వారితో కలిసి దుబ్బాక మండలాన్ని అభివృద్ధి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నా అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మమ్ములను దుబ్బాక జెడ్పిటిసిగా ఎన్నుకోవాలని దుబ్బాక నియోజకవర్గం ప్రజలను చేతులెత్తి నమస్కరిస్తున్నాను. మాతో గౌడ కులస్తులు కలిసి మేము పూర్తి మద్దతు ఇస్తామని వారు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో మద్దుల సోమేశ్వర్ రెడ్డి మార్గదర్శకంలో నిరంతరం ప్రజలకు సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ పథకాలు గడపగడపకు అందజేస్తానని మాజీ ఎంపీటీసీ అమర గౌడ్ పేర్కొన్నారు



# మరొక ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న ప్రజా వాయిస్ సీఈవో మేనం శ్యామ్

**సిద్ధిపేట పవర్ సెప్టెంబర్ 27**





తెలుగుభాషకల్చరల్అసోసియేషన్ఆధ్వర్యంలో గాంధీనగర్ విజయవాడలో తెలంగాణ నుండి మేనం శ్యామ్ తో పాటు మరో ముగ్గురికి అవార్డులు విజయవాడ/హైదరాబాద్ డాక్టర్ ధనాశి ఉషారాణి సంకల్పంతో తెలుగు భాష కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో విశేషమైన ఆయా రంగాలలో కృషి చేస్తున్న వారిని గుర్తించండి అవార్డులు ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లోని డాక్టర్లు లాయర్లు సినీ ప్రముఖులకు, సీనియర్ జర్నలిస్టులకు అవార్డులు ప్రధానం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నాలుగు అవార్డులు ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో నలుగురు జర్నలిస్టులను గుర్తించి ఉత్తమ జర్నలిస్టు అవార్డులతో పాటు మెమొంటో కూడా అందజేశారు. ప్రజల కష్ట సుఖాలను దృష్టిలో ఉంచుకొని సమాజసేవపై ప్రేమ కురిపించే నలుగురు ఉత్తమ జర్నలిస్టులు ఎంపిక చేయడం జరిగింది అందులో ప్రజా వాయిస్ సీఈవో మేనం శ్యామ్ కి ఉత్తమ జర్నలిస్టు అవార్డుతోపాటు మెమొంటే కూడా ప్రధానం చేశారు. అదేవిధంగా జర్నలిజంలో ఒక లెజెండరీ అయినా ఆనం చిన్ని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. బాపట్ల కృష్ణమోహన్ తో పాటు కరీంనగర్ కు చెందిన మరో జర్నలిస్టు కూడా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మేనం శ్యామ్ మాట్లాడుతూ ఒక జర్నలిస్ట్ కు కావాల్సింది గుర్తింపు అతి ముఖ్యమైనది ఇటువంటి ప్రోగ్రాం చేస్తూ జర్నలిస్టులను ఎంకరేజ్ చేస్తున్న డాక్టర్ ఉషారాణి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అదే విధంగా తిరుపతికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సంపాదకీయులు ప్రసాద్ కి ధన్యవాదాలు తెలియజేశారు. జర్నలిజం అనేది డబ్బులు సంపాదించుకోవడానికి చాలామంది వస్తుంటారు కానీ పేద ప్రజల వైపున ఎన్ని కేసులు అయినా కొట్లాడి ముందుకు వెళ్తున్నాము ఇంతకుముందు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన అతిపెద్ద కార్యక్రమంలో కూడా నాకు ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు లభించడం ఇది రెండవ ఉత్తమ జర్నలిస్టు అవార్డు మళ్లీ అందులో విజయవాడలోనే లభించడం ఆ కనకదుర్గమ్మ సాక్షిగా కనకదుర్గమ్మ ఆశీస్సులతో మరింత ముందుకు వెళ్లి పేద ప్రజల వైపునే మా జర్నలిజం ఉంటది ప్రజా వాయిస్ ఉంటది, ఇంత గొప్ప అవకాశం ఇస్తున్న నా తెలంగాణ ప్రజలతోపాటు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అదేవిధంగా డాక్టర్ ఉషారాణి ఇంత పెద్ద ప్రోగ్రామ్స్ చేపట్టడం అందులో ఒక గవర్నమెంట్ ఎంప్లాయ్ అయ్యుండి కూడా చంద్రగిరి నియోజకవర్గం చిత్తూరు జిల్లాలో పుట్టిన ఉషారాణి పంచలంచలుగా ఎదుగుకుంటూ అందరికీ ప్రోత్సాహం కల్పించుకుంటూ ఇంకా ముందు వరుసలోకి వెళ్లాలని మనస్ఫూర్తిగా ప్రజా వాయిస్ కోరుకుంటుంది అని తెలియజేశారు.



## దుబ్బాక ఎమ్మెల్యే కలిసిన రేషన్ డీలర్లు.

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 27 ప్రతినిధి**

దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి కలిసిన సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్ల సంఘం నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షులు వంగరీ నాగరాజు డీలర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు,గత 6 నెలలలు గా పెండింగ్ లో ఉన్న కమిషన్ డబ్బులు బతుకమ్మ ,దసరా పండుగ వరకు వచ్చేల, ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన డీలర్లు కి 5000/ కనీస గౌరవ వేతనం, క్వింటాల్ కి 300/ కమిషన్ విడుదల చేయడం పలు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు .. కార్యక్రమంలో జిల్లా కోశాధికారీ జూలూరి నాగ భూషణం జిల్లా కార్యవర్గం , నియోజకవర్గం లోని మండల అధ్యక్షులు, దుబ్బాక మండలం అధ్యక్షులు లక్ష్మ రెడ్డి, అక్బర్ భూంపల్లి మండల నారాయణ రెడ్డి,మీరుదొడ్డి మండల అధ్యక్షులు అలిమెళ్ళి నరేష్ , డీలర్లు నాగేష్,కుమార్,నర్సింలు , వినయ్, తదితరాలు పాల్గోన్నారు..

## దుర్గామాత నవరాత్రులు భాగంగా మహాలక్ష్మి అవతారం

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి సెప్టెంబర్ 27.**

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డిలో హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గా మాత ఆరో రోజు సందర్భంగా మహాలక్ష్మి అవతారం సందర్భంగా భారీ ఎత్తున మహిళలు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. మహాలక్ష్మి అవతారంలో ప్రత్యేకమైన పూజలు కుంకుమార్చన గురించి విశిష్టత గురించి వైదిక నిర్వాహకులు రాజ పున్నయ్య శర్మ చంద్రశేఖర్ శర్మ భక్తులకు ప్రజలకు అమ్మవారి యొక్క విశిష్ట గురించి వివరించారు. అనంతరం గ్రామ ప్రజలు భక్తులు మహాలక్ష్మి అవతారంలో ఉన్న దుర్గామాతను సందర్శించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో దాండియా కోలాటం మహిళలతో భారీ ఎత్తున నిర్వహించారు.





## దుర్గ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద గుండవెల్లి గ్రామంలో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక్ గౌడ్

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 27 ప్రతినిధి**

దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద గుండవెల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ పూజలో పాల్గొని ఆ దుర్గ మాత యొక్క ఆశీస్సులు పొంది గ్రామంలోని ప్రజలందరూ అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దుర్గ మాతను ప్రతి ఒక్కరు ఆశీర్వాదం పొంది పంటలతో ఆరోగ్యం లతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. మరియు దుర్గ మాత ఆశీర్వాదం ప్రతి ఒక్కరు పొందాలని ఈ సందర్భంగా కార్తీక గౌడ్ తెలిపారు. మరియు అన్నదానంలో పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు. మరి దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీకగౌడుకు అమ్మవారి చీరను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంజా సత్యం,, తాళ్ల మల్లారెడ్డి చందిరి వేణుగోపాల్ రెడ్డి, మాల యాదగిరి, దొడ్ల గంగారం, హబ్సి పూర్ సురేష్, కొత్త దేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విపత్కర పరిస్థితుల్లో ముందు నిలిచిన చేర్యాల పోలీసులు

- **సీఐ శ్రీను, ఎస్ఐ వేముల నవీన్ ఆద్వర్యంలో శ్రమించిన పోలీస్ బృందం**
- **రోడ్లపై నీరు నిలవకుండా కుడి చెరువు వైపు మళ్లింపు**

**చేర్యాల, సెప్టెంబర్ 24(సిద్ధిపేట పవర్)** సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా విపత్కర పరిస్థితుల్లోనూ పోలీసులు నిరాటంకంగా ,నిర్విరామంగా విధులు నిర్వహిస్తూ,ప్రజలకు సేవ చేయడానికి, చట్టాన్ని అమలు చేయడానికి, నేరాలను నివారించడానికి, శాంతిభద్రతలను కాపాడటానికి, రాజకీయ పరంగా ఎన్ని వత్తిడులు ఉన్న పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు సేవచేయడానికే సిద్దంగా ఉంటారు. కానీ అత్యవసర పరిస్థితులు, పండుగలు, ప్రమాదలు, వరదలు వచినప్పుడు పగలు, రాత్రి తేడా లేకుండా విధులు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తుంటారు. అలాంటి సంఘటనే చేర్యాల పట్టణంలో జరిగింది. రాత్రి కురిసిన భారీ వర్షానికి చేర్యాల పట్టణం సగా భాగం నీటిలో మునిగిపోయే ప్రమాదం నుండి చేర్యాల సీఐ ఎల్. శ్రీను, ఎస్ఐ వేముల నవీన్ ఆద్వర్యంలో ఉదయం నుంచే ఏర్పాట్లలో పోలీసుల బృందం నిమగ్నమయ్యారు. చేర్యాల చెరువు నుండి బయటకు వస్తున్న భారీ వరదకు, రాత్రి కురిసిన వర్షపు నీరు ఒక్కసారిగా చేర్యాల పట్టణాన్ని చుట్టుముట్టాయి. వరద నీరు భారీగా నిలిచిపోవడంతో ఉదయం నుండి సిద్దిపేటజనగాం ప్రధాన రహదారి పై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వెంటనే స్పందించిన సీఐ శ్రీను బృందం ఉదయం నుంచే నిర్విరామంగా విధులు నిర్వహించి రహదారులపై నిలిచిపోయిన నీటిని పలు పార్టీల నాయకులు, యువకులతో కలిసి జేసీబీ సహాయంతో ప్రజలకు ఎలాంటి నష్టం జరుగకుండా కంధకాలు తీసి చెరువు వైపు మళ్లించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కనీసం పచ్చి మంచినీళ్ళు ముట్టకుండ పనిచేసిన సీఐ శ్రీను బృందాన్ని పట్టణ ప్రజలతోపాటు, మండల ప్రజలు, నాయకులు శభాష్ పోలీస్ అంటున్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బీరయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, కాంగ్రెస్ మండల నాయకులు మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, ఏఎంసీ ఏఎంసి డైరెక్టర్ పాల లక్ష్మీనారాయణ, రాగుల శ్రీనివాస్ రెడ్డి, శేవల్ల రాజయ్య, వెలుగల మల్లేశం, సూర రాజు, పోలీస్ బృందం, తదితరులు పాల్గొన్నారు.







రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్గా ఎన్నికైన సందర్భంగా అబ్దుల్ రెహమాన్ గారికి శాల్వాతో పోలో సన్మానించడం జరిగింది ఔట్సోర్సింగ్ జిల్లా ప్రెసిడెంట్ కొండమల్ల యాదగిరి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజిరెడ్డి రాజమల్లు రాజు కనకరాజు తదితరులు పాల్గొన్నారు



# చిన్నారుల గుండె సమస్యల్ని ప్రాథమిక దశలోనే గుర్తించాలి

- **కిమ్స్ ఆస్పత్రి వైద్యనిపుణులు**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 27 ( సిద్దిపేట పవర్ ):** ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా శనివారం కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. టాలీవుడ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రధాన అతిథిగా పాల్గొని పీడియాట్రిక్ వారియర్స్‌ను సత్కరించారు. కిమ్స్ క్లినికల్ డైరెక్టర్ డా. బాబు ఎస్. మదార్కర్ మాట్లాడుతూ... పిల్లల్లో గుండె సమస్యలు పుట్టుకతోనే బయటపడతాయని, సరైన సమయంలో చికిత్స అందిస్తే వారు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించగలరని చెప్పారు. పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డా. అనిల్, కార్డియాలజిస్ట్ డా. సుధీప్ వర్మ మాట్లాడుతూ.. కిమ్స్ కడల్స్‌లో అంతర్జాతీయ స్థాయి వైద్య సదుపాయాలు ఉన్నందున తల్లిదండ్రులు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు.

# గాంధీ ఆసుపత్రిలో దారుణం...

- **ఆడ పసికందును విడిచిపెట్టి వెళ్ళిన తల్లి..**
- **అనారోగ్యంతో ఉన్న పాపకు ట్రీట్మెంట్ ఇస్తున్న సిబ్బంది**


**సికింద్రాబాద్, సెప్టెంబర్ 27 ( సిద్దిపేట పవర్ ):** గాంధీ ఆస్పత్రిలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది . శనివారం గాంధీ ఆసుపత్రి ఔట్ పేషంట్ బ్లాకులో ఓ మహిళ దాదాపు 6 నెలల వయసున్న ఆడ పసికందును అక్కడున్న ఓ జంటకిచ్చి ఇప్పుడే వస్తానని వెళ్లిపోయింది. గంటల సమయం గడిచినా...ఇంకా సదరు మహిళ తిరిగి రాకపోవడంతో ఆ జంట గాంధీ సిబ్బందికి చిన్నారి పాపను అప్పజెప్పి వెళ్లిపోయారు. పసికందు ఆరోగ్యం బాగా లేకపోవడంతో



సిబ్బంది ఎంసీహెచ్ భవనంలోని పీడియాట్రిక్ వార్డ్ లో అడ్మిట్ చేశారు. చిన్నారికి వైద్యులు ట్రీట్మెంట్ ఇస్తున్నారు.

# మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :** గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆర్ఎంఓ డాక్టర్. మంజుల ఆధ్వర్యంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది అందరూ కలసి బతుకమ్మను సాంప్రదాయ పద్ధతిలో వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆర్ ఏం ఓ డాక్టర్ మంజుల మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని తెలిపారు. బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేయడంతో పాటు మహిళల ఉన్నతిని చాటిచెప్పారు. పూలతో నింపిన బతుకమ్మ చుట్టూ మహిళలు పాటలు పాడుతూ, ఆనందంగా ఆడిపాడుతూ వేడుకలను సంప్రదాయబద్ధంగా కొనసాగించారు. బతుకమ్మ పండుగతో స్నేహభావం, ఐకమత్యం పెంపొందుతుందని, మహిళల ఆరాధనలో ప్రత్యేక స్థానం ఉన్న ఈ పండుగను ప్రతీ ఏటా ఉత్సాహంగా నిర్వహిస్తామని తెలిపారు.ఆసుపత్రి ప్రాంగణంలో బతుకమ్మ ఆటలు ఆడడానికి ఏర్పాటు చేసిన సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణ మేడం కు కృతజ్ఞతలు తెలిపారు.



# గిరిబాబు కు పురస్కారం.

**సిద్దిపేట పవర్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఆయా ప్రభుత్వ శాఖల మహిళ అధికారులు,ఉద్యోగులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా షార్ట్ ఫిల్మ్ డాక్యుమెంటరీ పోటీల్లో జిల్లా కేంద్రానికి చెందిన ముంజ గిరిబాబు అవార్డు కు ఎంపిక అయ్యాడు.ఈ సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ హైమావతి అవార్డును ప్రదానం చేసి గిరిబాబు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ ,జాయింట్ కలెక్టర్ అబ్దుల్ హైమద్,డిపిఆర్ఓ రవికుమార్ ,ఐఎంపీఆర్ డిప్యూటీ ఈఈ భూపాల్ ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రభుత్వం లో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం

- **గత 10 సంవత్సరాల్లో డబుల్ బెడ్ రూం లు ఇవ్వలేదు.. ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూశారు**
- **ఇందిరమ్మ ఇళ్లతో పాటు కొత్తగా రేషన్ కార్డులు ఇస్తున్నాం**
- **రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**సిద్ధిపేట పవర్ సిద్ధిపేట బ్యూరో:** ప్రజా పాలన ప్రభుత్వం లో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం అని రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం రసూల్ పుర జగదీష్ నగర్ కాలని లోని నారాయణ జోపిడి సంఘం వద్ద 22 కోట్ల 32 లక్షల రూపాయల వ్యయంతో 5 బ్లాక్ లుగా నిర్మించిన 288 డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రాజెక్టు ను మంత్రులు పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.. తిరుమలగిరి పరిధిలో గాంధీ నగర్ లో 47 మంది లబ్ధిదారులు ,శ్రీరామ్ నగర్ లో 9 మంది లబ్ధిదారులు , సికింద్రాబాద్ పరిధిలో నారాయణ జోపిడి వద్ద 288 డబుల్ బెడ్ రూం ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు మొత్తం 344 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం పట్టాలు మంత్రులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మా ప్రభుత్వం రాజకీయాలు ఉండవు గతంలో ప్రారంభించిన డబుల్ బెడ్ రూం నిధుల కొరత తో పెండింగ్ లో ఉంటే మా ప్రభుత్వం నిధులు కేటాయించి డబుల్ బెడ్ రూం ఇళ్ల ను పూర్తి చేసింద ని అన్నారు ఈరోజు వారు గృహ ప్రవేశం చేసుకున్నారు..వారికి శుభాకాంక్షలు తెలిపారు గత 10 సంవత్సరాల్లో డబుల్ బెడ్ రూం లు ఇవ్వలేదు.. ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూశారుప్రజా పాలన ప్రభుత్వం లో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం..గ్రామాల్లో పెద్ద ఎత్తున పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు జరుగుతున్నాయి అని అన్నారు హైదరాబాద్ లో ఇళ్ల నిర్మాణం ఎలా చేపట్టాలనే దానిపై ముఖ్యమంత్రి గారు ,హైదరాబాద్ ఇంచార్జి మంత్రి గా నేను ,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు చర్చిస్తున్నాం.. వారు నివసించే ప్రాంతంలోనే ఇళ్లు నిర్మించాలనే ప్రణాళికలు వేస్తున్నాం అని తెలిపారు పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి కంటోన్మెంట్ స్థలాలు ఇస్తే పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం అని అన్నారు హైదరాబాద్ లో స్లమ్స్ ,గుడిసెలు ఇల్లు లేని వారికి .. అక్కడ ఉన్న స్థలాలు ఇస్తే మొదటి ప్రాధాన్యత కల్పించి ఇల్లు నిర్మిస్తాం అని చెప్పారు



ఇందిరమ్మ ఇళ్లతో పాటు కొత్తగా రేషన్ కార్డులు ఇస్తున్నాం అని చెప్పారు గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేవు అని చెప్పారు హైదరాబాద్ లో 60 వేల రేషన్ కార్డులు పంపిణీ చేశాం అని చెప్పారు . ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.. అని చెప్పారు యూనిట్ల ఉచిత విద్యుత్..500 కి గ్యాస్ అందిస్తున్నాం అని చెప్పారు నారాయణ జోపిడి వద్ద ఏర్పాటు అయిన డబుల్ బెడ్ రూం ఇళ్ల కాలని ఆదర్శం కావాలి.. కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ,డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కంటోన్మెంట్ బోర్డు మెంబర్ నర్మదా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హౌసింగ్ పీడీ గౌతం, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు






# మాజీ సీఎం కేసీఆర్ సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ


- **-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే సేవలకు నిలయం**
- **ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే ప్రజలకు ఒక భరోసా**
- **గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్:27** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో మంజూరైన 62 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... ఆరోగ్య సమస్య లతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కోసం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా వారికి శనివారం 62 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది అని అన్నారు. గతంలోని కెసిఆర్ ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను గరిష్ట మొత్తంలో మంజూరు చేయడం జరిగింది అన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులలో కోతలను విధిస్తూ తక్కువగా డబ్బులను మంజూరు చేయడం దారుణంగా ఉందన్నారు. కాంగ్రెస్ అంటేనే కోతల ప్రభుత్వం అన్నారు.పేద ప్రజల పట్ల ఆలోచించి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను పెంచాలని వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ సీఎం కేసీఆర్ సహకారంతో ప్రతి 15 రోజులకు ఒకసారి దాదాపు 50 నుండి 60 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే సేవలకు నిలయమన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే ప్రజలకు ఒక భరోసా నమ్మకమన్నారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అవినీతి లేకుండా ప్రతి గడపకు అవినీతి లేకున్నా సంక్షేమ ఫలాలను అందించిన ఘనత కెసిఆర్ ది అన్నారు గతంలోని కేసీఆర్ ప్రభుత్వం హయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా 24 గంటలు వచ్చేది కరెంటు కెసిఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు వృద్ధులకు ఒంటరి మహిళలకు వితంతువులకు ఆసరా పెన్షన్లు వికలాంగులకు పెన్షన్లు సకాలంలో రైతుబంధు సొమ్మును జమ చేయడం రైతుల పండించిన ధాన్యాలకు గిట్టుబాటు ధరలను కల్పించడం రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను ఎరువులను సరఫరా చేయడం లాంటి అనేక రకాల సంక్షేమ ఫలాలను భారతదేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేసిఆర్ ప్రభుత్వం అందించిందన్నారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో 1100కు పైగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు హాస్టల్ వసతులను కల్పించి కార్పొరేట్ స్థాయి మాదిరిగా గురుకుల పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యను అందించిన ఘనత కేసిఆర్ ది అన్నారు అంతేకాకుండా గత కేసీఆర్ ప్రభుత్వం గ్రామాలు పరిశుభ్ర గ్రామాలుగా మారాయని కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలలో అపరిశుభ్రత పెరిగిపోవడం వలన డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాలు ప్రబలి ప్రజలు చనిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు కెసిఆర్ హయాంలో ప్రతి గ్రామానికి డంపింగ్ యార్డ్ నిర్మాణం గ్రేవీ యార్డు నిర్మాణం తడి చెత్త పొడి చెత్త సేకరణకు ట్రాక్టర్ను ఇవ్వడంతో పాటు గ్రామాలలో ఎక్కడ కూడా చెత్త లేకుండా చెత్త రహిత గ్రామాలుగా పరిశుభ్ర గ్రామాలుగా ఆరోగ్య గ్రామాలుగా మార్చిన ఘనత కేసిఆర్ ది అన్నారు.కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తూ పూటకో మాట మాట్లాడటం కమిషన్ నోటీసుల పేరిటం కాలేశ్వరం పేరిట ఇచ్చిన హామీలను అమలు చేయడం పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేయాలని ప్రజలను కోరారు, కేంద్రంలోని నరేంద్ర మోడీ విధానాల వలన బంగారం ఒక లక్ష 18 వేల రూపాయలు అయిందన్నారు లీటర్ పెట్రోల్ 120 రూపాయలు డీజిల్ 110 అయిందన్నారు జీఎస్టీ రూపంలో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు పేద ప్రజల సొమ్మును వసూలు చేసి కార్పొరేట్ కంపెనీల బడా బాబులకు కొమ్ము కాసింది అన్నారు మేక్ ఇన్ ఇండియా అంటే చైనా నుండి యూరియాను దిగుమతి చేసుకోవడం, మలేషియా నుండి ఆయిల్ దిగుమతి చేసుకోవడం, రష్యా జపాన్ నుండి నుండి సామాగ్రిని దిగుమతి చేసుకోవడమేనా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ బిజెపి రెండు ఒక్కటై తెలంగాణ రాష్ట్ర ప్రజల సొమ్మును దోచుకుంటూ ఆంధ్రా నాయకులకు వత్తాసు పలుకుతూ ఢిల్లీకి మూటలు మోస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధినీ సంక్షేమాన్నిగాలికి వదిలేశారని మండిపడ్డారు, తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి తెచ్చింది ఇచ్చింది గుండు సున్నా 0 అని తెలిపారు, స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపి నాయకులు డిపాజిట్లను గల్లంతు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



# ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థికి ఆర్థిక సహాయం

**సిద్ధిపేట పవర్, గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్:27:** సిద్ధిపేట జిల్లా కొండపాక గ్రామానికి చెందిన జాలిగామ బాల్ లక్ష్మి కనకరాజు కూతురు హారిక ఎంబీబీఎస్ సీటు సాధించినందుకు ఎంఇఎస్ఎస్ సభ్యుల అంగీకారంతో హారికను అభినందించి చిరు సన్మానం చేసి ఖర్చుల కోసం 20 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హారిక ఎంతో కష్టపడి చదివి కరీంనగర్ లో ఎంబీబీఎస్ ఫ్రీ సీటు సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగులు రామకృష్ణ, కనకయ్య రామచంద్రం, బాలరాజు, బాలకిషన్,దర్గయ్య ప్రశాంత్, ప్రవీణ్, భరత్, పాల్గొన్నారు.



# గంజాయి రహిత జిల్లాగా మార్చాలన్నదే ఎస్ఐ నవీన్ ఆశయం

**సిద్దిపేట పవర్ చేర్యాల సెప్టెంబర్ 27**

నార్కోటిక్ డాగ్స్ తో గంజాయి మత్తుపదార్థాల నివారణ గురించి చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చుంచనకోట గ్రామంలో కిరాణా షాప్స్ టీ స్టాల్స్ లలో, ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దు ఈ సందర్భంగా చేర్యాల ఎస్ఐ నవీన్, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చుంచనకోట గ్రామంలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట



ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా చేర్యాల పోలీసుల కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది అజయ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

